# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం 27 డిసెంబర్ 2024 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు 12


## 28న తిమ్మారెడ్డి గూడానికి మంత్రులు రాక

- సభ ఏర్పాటును పరిశీలించిన కాలే యాదయ్య



**చేవెళ్ల డిసెంబర్ 26 (నినాదం న్యూస్):**
రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకర్గం షాబాద్ మండలం తిమ్మారెడ్డిగూడ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవనికి శనివారం రోజున తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ, రంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ మంత్రి వర్యులు శ్రీధర్ బాబు, పంచాయతిరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి వర్యులు సీతక్క, వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర్ రావు పాల్గొని అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నారు. నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య పర్యటన ప్రదేశాల ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం షాబాద్ మండలం మద్దూరు గేట్ దగ్గర నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ వి రెస్టారెంట్, ధాభా ఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పిసరి సురేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్, మాజీ ఎంపిటిసి గుండాల అశోక్, మాజీ ఎంపిటిసి మద్దూరు పాండు, షాబాద్ దర్శన్ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఈ పండ్లను ఎట్టి పరిస్థితిలోనూ

## పొట్టుతో సహా తినాల్సిందే..

మనకు తినేందుకు అనేక రకాల పండ్లు అందుబాటులో ఉన్నాయి. కొన్ని రకాల పండ్లు మనకు సీజనల్‌గా లభిస్తాయి. ఇంకొన్ని మనకు ఏడాది పొడవునా అందుబాటులో ఉంటాయి. అయితే సీజన్లలో లభించే పండ్లను తినడంతోపాటు ఏడాది పొడవునా మనకు అందుబాటులో ఉండే పండ్లను సైతం తరచూ తినాల్సి ఉంటుంది. దీంతో శరీరానికి కావల్సిన పోషకాలు లభించడంతోపాటు రోగాలు రాకుండా మనల్ని మనం రక్షించుకోవచ్చు. ఆరోగ్యంగా ఉంటారు. అయితే కొన్ని రకాల పండ్లను కొందరు పొట్టు తీసి తింటుంటారు. కానీ అలా చేయకూడదు. పొట్టు తీయకుండానే తినాలి. ఇక ఏయే పండ్లను పొట్టుతో తినాలో ఇప్పుడు తెలుసుకుందాం...



జామ పండ్లలో విటమిన్లు, మినరల్స్ అనేకం ఉంటాయి. ఈ పండ్లను కొందరు పొట్టు తీసి తింటారు. కానీ వీటిని పొట్టుతోనే తినాల్సి ఉంటుంది. జామ పండ్లను పొట్టుతో తినడం వల్ల ఫైబర్, విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా లభిస్తాయి. ఇవి మనల్ని తాజాగా, ఆరోగ్యంగా ఉంచుతాయి. రోగాల నుంచి రక్షిస్తాయి. ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. అలాగే అంజీర్ పండ్లను కూడా పొట్టుతోనే తినాల్సి ఉంటుంది. వీటి పొట్టులో ఫైబర్, విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. రోగాలు రాకుండా చూస్తాయి. అదేవిధంగా యాప్రికాట్స్‌ను కూడా పొట్టుతోనే తినాల్సి ఉంటుంది. యాప్రికాట్స్ మనకు డ్రై ఫ్రూట్స్ రూపంలో లభిస్తాయి. ఇవి కాకుండా సాధారణ పండ్లు కూడా మనకు అందుబాటులో ఉంటాయి. వీటిని పొట్టుతో సహా తినాలి. దీంతో ఫైబర్, విటమిన్లు ఎ, సి లభిస్తాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి.

**చెర్రీ పండ్లు..** వేసవిలో మనకు మామిడి పండ్లు అధికంగా లభిస్తాయి. ఈ సీజన్‌లోనూ మనకు అక్కడక్కడా ఈ పండ్లు కనిపిస్తుంటాయి. అయితే ఈ పండ్లను కూడా తొక్కతోనే తింటే మంచిది. కార్బైడ్ వేసి పండించిన పండ్లను మనం తొక్కతో తినలేం. కానీ సహజసిద్ధంగా పండిన పండ్లను మాత్రం కచ్చితంగా తొక్కతోనే తినాల్సి ఉంటుంది. మామిడి పండ్ల తొక్కలో అనేక విటమిన్లు, మినరల్స్‌తోపాటు ఫైబర్ ఉంటుంది. దీంతో జీర్ణ క్రియ మెరుగు పడుతుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే చెర్రీ పండ్లను కూడా పొట్టుతోనే తినాలి. ఇవి ఎంతో తియ్యగా ఉంటాయి. మనకు అనేక లాభాలను అందిస్తాయి. ఈ పండ్లను పొట్టుతో తింటే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు లభిస్తాయి. వీటిని మనం సాయంత్రం సమయంలో స్నాక్స్ రూపంలోనూ తినవచ్చు.




- బెట్టింగ్‌ల కోసం కోటిన్నర అప్పు చేసిన యువకుడు
- అధిక వడ్డీకి ఆశపడి యువకుడికి అప్పులు
- వడ్డీలు కట్టలేక చేతులెత్తేసిన యువకుడు
- జమ్మికుంటలో జోరుగా జరుగుతున్న చర్చ
- వడ్డీ వ్యాపారస్తులపై అధికారులు నిఘా పెంచాలి

2లో..

### ఆన్‌లైన్ బెట్టింగ్‌లతో..

# యువత చిత్తు




కొసరు కోసం చూస్తే అసలు పోయినట్లు పది రూపాయల వడ్డీకి ఆశపడి వెనుక ముందు చూడకుండా ఒక 25 సంవత్సరాల యువకుడికి సుమారు కోటిన్నర అప్పు ఇచ్చిన ఘటన జమ్మికుంటలో చోటుచేసుకుంది... జమ్మికుంట పట్టణానికి చెందిన ఒక యువకుడు ఆన్లైన్ బెట్టింగుల కు బానిసై అందిన చోట్ల అప్పుచేసి నేడు చేసిన అప్పులు కట్టలేక వడ్డీ ఇచ్చిన వారి టార్చర్ భరించలేక ఏం చేయాలో తెలియని పరిస్థితుల్లో ఆ యువకుడు పరారీలో ఉన్నట్లు సమాచారం.. వివరాల్లోకి వెళితే పట్టణానికి చెందిన ఒక యువకుడు తన సహచర మిత్రులతో పాటు మరికొంతమంది దగ్గర లక్ష రూపాయల నుండి మొదలుకొని ఐదు లక్షల వరకు అందిన చోటల్లా అప్పుచేసి ఆ డబ్బులను ఆన్లైన్ బెట్టింగు లో ఆటలు వాడి నష్టపోయినట్లు అతని సన్నిహితులు చర్చించుకుంటున్నారు...

జమ్మికుంట, డిసెంబర్26 (నినాదం న్యూస్) :

### మిరియాలను రోజూ తింటే..

## ఏం జరుగుతుందో తెలుసా..



భారతీయులు ఎంతో పురాతన కాలం నుంచే నల్ల మిరియాలను వంటల్లో ఉపయోగిస్తున్నారు. మిరియాల్లో రెండు రకాలు ఉంటాయి. తెలుపు రంగు మిరియాలు కూడా ఉంటాయి. కానీ మనం నల్ల మిరియాలనే వాడుతుంటాం. ఇవి మన వంట ఇంటి పోపు దినుసుల్లో ఒకటిగా ఉన్నాయి.

అయితే ఘాటుగా ఉంటాయి కనుక చాలా మంది మిరియాలను తినేందుకు ఇష్టపడరు. కానీ ఆయుర్వేదంలో మిరియాలకు ఉన్న ప్రాధాన్యత అంతా ఇంతా కాదు. మిరియాలు ఘాటుగా ఉన్నప్పటికీ ఇవి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. మిరియాలను మనం రోజువారి ఆహారంలో భాగం చేసుకోవచ్చు. మనం తినే ఆహారాలపై మిరియాల పొడి చల్లి తినవచ్చు. లేదా మిరియాలను నీటిలో వేసి మరిగించి తాగవచ్చు. ఇలా ఏ విధంగా మిరియాలను తీసుకున్న మనకు ఆరోగ్య ప్రయోజ నాలే కలుగు తాయి. మిరియాల వల్ల అనేక వ్యాధులు నయమవు తాయని ఆయుర్వేదం చెబుతోంది.

**అధిక బరువు తగ్గుతారు..**
మిరియాలను ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో తీసుకుంటే మంచిది. దీంతో రోజంతా మెటబాలిజం ఎక్కువగా ఉంటుంది. క్యాలరీలు వేగంగా ఖర్చువుతూనే ఉంటాయి. దీంతో మనం పనిచేయకపోయినా కొవ్వు కరుగుతూనే ఉంటుంది. ఇలా జరగడం వల్ల అధిక బరువు తగ్గుతారు. కనుక బరువు తగ్గాలనుకునే ప్రణాళికలో ఉన్నవారు ఉదయం మిరియాలను తింటే ప్రయోజనం ఉంటుంది. మిరియాలను తినడం వల్ల శరీరంలోని వాపులు, నొప్పులు కూడా తగ్గుతాయి. మిరియాలలో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. అందువల్ల నొప్పులు, వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ముఖ్యంగా ఆర్థరైటిస్ నొప్పులు ఉన్నవారికి ఇది ఎంతగానో మేలు చేస్తుంది. చలికాలంలో ఈ నొప్పుల నుంచి ఉపశమనం పొందవచ్చు. కనుక ఈ నొప్పులు ఉన్నవారు మిరియాలను రోజూ తినాల్సి ఉంటుంది.

## ఘనంగా సీపీఐ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**మహేశ్వరం, డిసెంబర్ 26 (నినాదం న్యూస్) :** 100 సంవత్సరాల చరిత్ర కలిగిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య శుభాకాంక్షలు తెలిపారు. గురువారం భారత కమ్యూనిస్టు పార్టీ శత జయంతి ఉత్సవాల సందర్భంగా మహేశ్వరం లోని జెండా ఆవిష్కరణ చేయడం ఈ కార్యక్రమానికి సీపీఐ మండల కార్యదర్శి పల్నాటి యాదయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య హాజరై మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26 న పుట్టిన ప్రజల సమస్యల పరిష్కారం కోసం.అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తూ,ఎన్నెన్నో సమరాలు చేసింది మరెన్నో త్యాగాలు చేసింది నాటి నుండి నేటి వరకుఅమరవీరుల అరుణ రక్తపు ధార సాక్షిగా ఎరుపెక్కిన ఎర్ర జెండా 99 ఏళ్లుగా రెపరేపలాడుతూనే ఉంది. స్వాతంత్ర ఉద్యమ రణరంగ సంగ్రామంలో పలువురు విప్లవకారులు, దేశ భక్తులు కలిసి దేశ స్వాతంత్ర్యం మరియు కమ్యూనిజం స్థాపన లక్ష్యంగా కాన్పూర్ లో సమావేశమై భారత కమ్యూనిస్ట్ పార్టీ ఏర్పాటు సభను నిర్వహించారు.అదే సిపిఐ ఆవిర్భావ దినం. ప్రజా సమస్యలపై పాలకులపై పోరాటాలను నిర్వహించిన అగ్రభాగాన నిలిచింది సిపిఐ వీరతెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం సాగించి,గులాము బతుకొద్దంది గుతుప లందుకోమంది,బనిస బతుకొద్దంది, బందూకై పేలింది,దొరల బురుజుల చుట్టూ బరిసెలతో బరిగీసింది,రజాకార్లతో నాడు రణం జేసి గెలిచింది.వెట్టి బతుకులను తట్టి లేపినది,శిస్తు కట్టబోమని కుస్తీ బట్టినది.నైజామోన్న తరిమికొట్టినది, రెపరెపలాడే ఎర్రజెండా ఎదిరించి పోరాడే జెండా నైజాం రాజరిక వ్యవస్థను నిర్మూలించడంతో పాటు దున్నేవాడికి భూమి నినాదంతో లక్షలాది ఎకరాలు భూమిలేని పేదలకు భూ పంపిణి చేసిన ఘనత భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కి వుంది. అసమానతలు లేని సమాజ నిర్మాణ కోసం అశేష త్యాగాలు చేసిన చరిత్ర కమ్యూనిస్టుల ది.పీడిత ప్రజల కోసం వెలలేని త్యాగాలు చేసింది. దున్నేవాడికి భూమి నినాదంతో లక్షలాది ఎకరాలు పేదలకు పంచింది. నిజాం రాచరికాన్ని రద్దు చేయడంలో కీలక భూమిక వహించింది.బ్యాంకులను జాతీయం చేయడంలో ప్రధాన పాత్ర పోషించింది.ప్రభుత్వ సంస్థల ఏర్పాటులో అగ్రగామిగా నిలిచింది, తాగు,సాగు నీరు కోసం ప్రాజెక్టులు నిర్మాణం చేయడంలో పెద్ద పాత్ర పోషించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మహేశ్వ రం నియోజకవర్గ కార్యదర్శి బి.దత్తు నాయక్, సిపిఐ నాయకులు దారా బ్రహ్మాచారి, రాములు, నరసింహ పుష్పమ్మ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ బెట్టింగ్‌లతో.. యువత చిత్తు

**జమ్మికుంట, డిసెంబర్ 26 (నినాదం న్యూస్) :**
ఒక చిన్న ఉద్యోగం చేస్తూ జీవిస్తున్న యువకుడికి ఆన్లైన్ బెట్టింగ్ ద్వారా లక్షల సంపాదించవచ్చునని ఆశతో అందిన చోట్లల్లా అప్పులు తెచ్చి బెట్టింగులు కట్టి సుమారు కోటిన్నర వరకు నష్టపోయినట్లు పట్టణంలో జోరుగా చర్చ జరుగుతుంది. కనీసం నిల్వ నీడ లేని ఆ యువకుడికి ఏం చూసి ఇచ్చినారో తెలియదు కానీ పది రూపాయల వడ్డీకి లక్షల రూపాయలు ఇచ్చారని కొంతమందికి ఆ యువకుడు 500000 అప్పు తీసుకుంటే 5 లక్షలకు పైన వడ్డీ కట్టినట్లు తెలుస్తుంది. గత నాలుగు రోజులుగా జమ్మికుంటలో ఈ విషయంపై జోరుగా చర్చ జరుగుతుంది. వెనక ముందు చూడకుండా కోటిన్నర రూపాయలు అప్పుగా ఇచ్చిన వారిలో కొంతమంది అతని దగ్గర ఎలాంటి వడ్డీ ఆశించకుండా కేవలం అతను బాగుపడతాడని నమ్మకంతో అప్పు ఇచ్చినట్లు తెలిసింది. మరి కొంతమంది కేవలం పది రూపాయల వడ్డీ కి ఆశపడి లక్షల రూపాయలు ఆ యువకుడికి ఇచ్చినట్లు తెలుస్తుంది.? తీరా బెట్టింగులో సుమారు కోటిన్నర పోగొట్టుకొని పరారీలో ఉన్న ఆ యువకుడిని బాధితులు జమ్మికుంటకు తీసుకొని వచ్చి విచారణ చేస్తే విస్తు పోయే నిజాలు బయటికి వచ్చినట్లు తెలుస్తుంది.? ఇచ్చిన డబ్బులు మొత్తం ఆన్లైన్ గేమ్స్ లో పెట్టి పోగొట్టుకున్నట్లు ఆధారాలు చూసి వారంతా అవాక్కయ్యారు? దీనితో చేసేది ఏమీ లేక అప్పులు ఇచ్చినవారు తలలు పట్టుకుంటున్నారు. మరి కొంతమంది మా డబ్బులు ఇవ్వకపోతే కేసులు పెడతామని బెదిరింపులకు గురి చేస్తున్నట్లు తెలుస్తుంది. ఆన్లైన్ గేమ్ లకు యువత దూరంగా ఉండాలి. జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి.
ఆన్లైన్ గేమ్ లకు యువత దూరంగా ఉండాలని బంగారు భవిష్యత్తు కొరకు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని చదువుకోవాలని ఆయన తెలిపారు. పిల్లల మీద తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకుంటారని వారి ఆశలను అడియాశలు చేయవద్దని ఆయన సూచించారు. కష్టపడి చదువుకొని మీ కుటుంబ నేపథ్యాన్ని గుర్తు చేసుకుంటూ ముందుకు సాగాలని ఇలాంటి దురలవాట్లకు దూరంగా ఉంటే భవిష్యత్తు బంగారం అవుతుందని ఆయన తెలిపారు. నేటి యువత మాదకద్రవ్యాలకు ఆన్లైన్ బెట్టింగులకు బానిసలు అవుతున్నారని తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఆయన తల్లిదండ్రులకు సూచించారు.

# ప్రపంచ దేశానికే ఆదర్శంగా పత్రీజీ ధ్యాన మహాయోగం గుర్తింపు






**మహేశ్వరం, డిసెంబర్ 26 (నినాదం న్యూస్)** : రంగారెడ్డి జిల్లా కడ్తాల్ లోని కైలాసపురి మహేశ్వర మహా పిరమిడ్ లో అద్భుతంగా జరుగుతున్న పత్రీజీ ధ్యాన మహా యాగంలో పత్రీజీ కూతురు పరిణిత పత్రీ సందేశాలు ధ్యానులకు మంచి జ్ఞానాన్ని అందిస్తున్నాయి. పత్రీజీ ధ్యాన మహా యాగంలో 6వ రోజు డిసెంబర్ 26 న పత్రీజీ అద్భుతమైన సందేశాన్ని ఇచ్చారు. ప్రపంచ దేశానికి గుర్తింపు గల పత్రీజీ ధ్యాన మహాయోగం సంసారంలోనే మనం నిర్వాణం చెందగలమని, సంసారంలోని జ్ఞానోదయం పొందుతారని, పత్రీజీ చెప్పేవారని గుర్తుచేసారు. సంసారం నుంచి ఆత్మజ్ఞానం వస్తుందని తెలియజేసారు, అహింసా పరమో ధర్మః అనేది బుద్ధుడు ఇచ్చిన సూత్రమని అన్నింటికన్నా ఉన్నతమైన ధర్మం అహింసా ధర్మమని తెలియజేసారు. అందరూ అహింసాతత్వంతో ఉండాలని, మనతో మనం కరుణతో ఉండాలని వివరించారు. అలాగే ఇతరులతో, మన కుటుంభసభ్యులతో కూడా అహింసాతత్వంతో ఉండాలని సూచించారు. పిరమిడ్ మాస్టరంటేనే ధ్యాని, శాకాహారి, అహింసా వాది అని తెలియజేసారు. రంగారెడ్డి జిల్లా కడ్తాల్ లోని కైలాసపురి మహేశ్వర మహా పిరమిడ్ లో పత్రీజీ ధ్యాన మహా యాగం అనేక వైవిధ్యమైన కార్యక్రమాలతో ఘనంగా జరుగుతోంది. పత్రీజీ ధ్యాన మహా యాగం లో 6వ రోజు నిర్వహించిన వీఐపీ గెస్ట్ సందేశాల కార్యక్రమంలో పి ఎం సి మేనేజింగ్ డైరెక్టర్ ఆనంద్ పాల్గొని సందేశాన్ని ఇచ్చారు. పత్రీజీ కోట్లాది మందికి ధ్యానం అందించారని, దీనికి టెక్నాలజీని జోడించారని తెలిపారు. పత్రీజీ టెక్నాలజీకి ఒక పేరుపెట్టారని అదే పి ఎం సి అని తెలిపారు. నిన్ననే పి ఎం సి యాప్ ను ఆవిష్కరించామని, ఇప్పుడు పి ఎస్ ఎస్ ఎం అనే యాప్ రాబోతోందని చెప్పారు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సత్యాన్వేషికి ఇది ఒక అధ్భుత అవకాశమని తెలియజేసారు. అనేక ఆధ్యాత్మిక సంస్థలున్నాయని అయితే వాటికి సొంత టీవీ చానెల్స్ లేవని చెప్పారు. అమెరికాలోని టెక్సాస్ స్టేట్ డల్లాస్ సిటీ లో పిఎంసి గ్లోబల్ ను ఇటీవల ప్రారంభించడం జరిగిందని తెలిపారు. 2025 నుంచి పిఎంసి తన విశ్వరూపం చూపబోతుందని తెలియజేసారు. రంగారెడ్డి జిల్లా కడ్తాల్ లోని కైలాసపురి మహేశ్వర మహా పిరమిడ్ లో జరుగుతున్న పత్రీజీ ధ్యాన మహా యాగంలో పైమా పి వై ఎం ఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు ధ్యానులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పత్రీజీ ధ్యాన మహాయాగంలో 6వ రోజు పైమా లోగోను లాంచ్ చేసారు. ఈ కార్యక్రమంలో పరిణిత పత్రీ, పైమా గ్లోబల్ ఇంచార్జ్ విశ్వనాథ్, పైమా సభ్యులు, అలాగే హింది ఎండీ అలేఖ్య, సీఈవో అమూల్య సమక్షంలో పైమా లోగోను ఆవిష్కరించారు.అనంతరం మాట్లాడిన పరిణిత పత్రీ పత్రీజీ ఆశయా సాధన కోసం పైమా టీం మొత్తం ఎంతగానో కృషి చేస్తున్నారని కొనియాడారు. వారికి కృతజ్ఞతలు తెలియజేసారు. రంగారెడ్డి జిల్లా కడ్తాల్ లోని కైలాసపురి మహేశ్వర మహా పిరమిడ్ లో పత్రీజీ ధ్యాన మహా యాగం కార్యక్రమంలో ప్రతిరోజు నిర్వహిస్తున్న ట్రూత్ ఫర్ యూత్ అనే కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది ఇందులో సీనియర్ పిరమిడ్ మాస్టర్లు, మోటివేషనల్ స్పీకర్లు పాల్గొని తమ సందేశాల ద్వారా యువతలో మంచి స్ఫూర్తిని కలిగిస్తున్నారు. పత్రీజీ ధ్యాన మహా యాగంలో 6వ రోజు డిసెంబర్ 26 న నిర్వహించిన కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ ఆనంద్, అమెరికా పిరమిడ్ మాస్టర్ సీతల్ పాల్గొని సందేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీతల్ పత్రీజీ ధ్యాన మహా యాగం కార్యక్రమం అధ్బుతంగా నిర్వహిస్తున్నారని కొనియాడారు. తాను ధ్యానంలోకి 2009 లో వచ్చానని తెలిపారు. అప్పటి నుంచి తన జీవితం ఎంతో అధ్బుతంగా కొనసాగుతుందని చెప్పారు. యువతను ధ్యాన మార్గంలోకి తీసుకొనిరావాలని కోరారు. అనంతరం కెనడా పిరమిడ్ మాస్టర్ ఐశ్వర్య, మేనేజింగ్ డైరెక్టర్ ఆనంద్ సతీమణి పూనమ్ లు తమ ధ్యాన అనుభవాలను తెలియజేసారు.రంగారెడ్డి జిల్లా కడ్తాల్ లోని కైలాసపురి మహేశ్వర మహా పిరమిడ్ లో పత్రీజీ ధ్యాన మహా యాగం కార్యక్రమంలో ప్రతిరోజు నిర్వహిస్తున్న ట్రూత్ ఫర్ యూత్

అనే కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది ఇందులో సీనియర్ పిరమిడ్ మాస్టర్లు, మోటివేషనల్ స్పీకర్లు పాల్గొని తమ సందేశాల ద్వారా యువతలో మంచి స్ఫూర్తిని కలిగిస్తున్నారు. పత్రీజీ ధ్యాన మహా యాగంలో 6వ రోజు డిసెంబర్ 26 న నిర్వహించిన కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ ఆనంద్, అమెరికా అట్లాంట పిరమిడ్ మాస్టర్ సీతల్ పాల్గొని సందేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీతల్ పత్రీజీ ధ్యాన మహా యాగం కార్యక్రమం అధ్బుతంగా నిర్వహిస్తున్నారని కొనియాడారు. తాను ధ్యానంలోకి 2009 లో వచ్చానని తెలిపారు. అప్పటి నుంచి తన జీవితం ఎంతో అధ్బుతంగా కొనసాగుతుందని చెప్పారు. యువతను ధ్యాన మార్గంలోకి తీసుకొనిరావాలని కోరారు. అనంతరం కెనడా పిరమిడ్ మాస్టర్ ఐశ్వర్య, మేనేజింగ్ డైరెక్టర్ ఆనంద్ సతీమణి పూనమ్ లు తమ ధ్యాన అనుభవాలను తెలియజేసారు. అనంతరం పబ్లిక్ స్పీకర్ ట్రైనర్ దశరతరామిరెడ్డి పాల్గొని ప్రకృతి నేర్పిన 21 పాఠాలు అనే విషయం గురించి ఆడియా, వీడియా ద్వారాల వివరించి ధ్యానులకు, యువతకు చక్కటి జ్ఞానాన్ని అందించారు. రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం లోని కైలాసపురి మహేశ్వర మహా పిరమిడ్ లో పత్రీజీ ధ్యాన మహా యాగం మహా అధ్బుతంగా జరుగుతోంది. యాగంలో 6 రోజు డిసెంబర్ 26న నిర్వహించిన కార్యక్రమంలో తెలుగు రాష్ట జిల్లా అధ్యక్షులు పాల్గొని తమ సందేశాలు ఇచ్చారు .
ఈసందర్భంగా తాము చేస్తున్న ధ్యాన, ఆత్మ జ్ఞాన కార్యక్రమాలు, అలాగే భవిష్యత్తులో చేపట్టబోయే పనుల గురించి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా నుంచి సంతోష్, జనగామ జిల్లా నుంచి కే, రాజేందర్, జోగులాంబ గద్వాల్ జిల్లా నుంచి మల్లప్ప, కామారెడ్డి జిల్లా నుంచి భూమిరెడ్డిలు తమ బృందాలతో పాల్గొని తమ జిల్లాల్లో ధ్యాన విస్తరణకు తాము చేస్తున్న కార్యక్రమాల గురించి, భవిష్యత్తులో చేయబోయే కార్యక్రమాల గురించి తెలియజేసారు. అలాగే తమ పిరమిడ్ ల గురించి, తాము నిర్వహిస్తున్న శాకాహార ర్యాలీల గురించి వివరించారు. అనంతరం వెస్ట్ గోదావరి జిల్లా అధ్యక్షుల వర్మ, విజయనగరం జిల్లా అధ్యక్షులు రామారావు, శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు బాలాజీలు తమ బృందాలతో పాల్గొని తమ ధ్యాన అనుభావాలు, అలాగే ధ్యాన, శాకాహార విస్తరణకు తమ జిల్లాల్లో చేపట్టిన కార్యక్రమాల గురించి తెలియజేసారు.
రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం లోని కైలాసపురి మహేశ్వర మహా పిరమిడ్ లో పత్రీజీ ధ్యాన మహా యాగం మహా అధ్బుతంగా జరుగుతోంది. యాగంలో 6 రోజు డిసెంబర్ 26న నిర్వహించిన కార్యక్రమంలో తెలుగు రాష్ట్రాల జిల్లా అధ్యక్షులు పాల్గొని తమ సందేశాలు ఇచ్చారు . ఈసందర్భంగా తాము చేస్తున్న ధ్యాన, ఆత్మ జ్ఞాన కార్యక్రమాలు, అలాగే భవిష్యత్తులో చేపట్టబోయే పనుల గురించి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా నుంచి సంతోష్, జనగామ జిల్లా నుంచి కే, రాజేందర్, జోగులాంబ గద్వాల్ జిల్లా నుంచి మల్లప్ప, కామారెడ్డి జిల్లా నుంచి భూమిరెడ్డిలు తమ బృందాలతో పాల్గొని తమ జిల్లాల్లో ధ్యాన విస్తరణకు తాము చేస్తున్న కార్యక్రమాల గురించి, భవిష్యత్తులో చేయబోయే కార్యక్రమాల గురించి తెలియజేసారు. అలాగే తమ పిరమిడ్ ల గురించి, తాము నిర్వహిస్తున్న శాకాహార ర్యాలీల గురించి వివరించారు. అనంతరం వెస్ట్ గోదావరి జిల్లా అధ్యక్షుల వర్మ, విజయనగరం జిల్లా అధ్యక్షులు రామారావు, శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు బాలాజీలు తమ బృందాలతో పాల్గొని తమ ధ్యాన అనుభావాలు, అలాగే ధ్యాన, శాకాహార విస్తరణకు తమ జిల్లాల్లో చేపట్టిన కార్యక్రమాల గురించి తెలియజేసారు.
రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం లోని కైలాసపురి మహేశ్వర మహా పిరమిడ్ లో పత్రీజీ ధ్యాన మహా యాగంలో పలువురు అత్యంత సీనియర్ పిరమిడ్ మాస్టర్లు పాల్గొని అధ్బుతమైన సందేశాలు ఇస్తున్నారు. పత్రీజీ ధ్యాన మహా యాగంలో 6వ రోజు డిసెంబర్ 26న బ్రహ్మర్షి తటవర్తి వీరరాఘవరావు, బ్రహ్మవిద్వరిష్ట తటవర్తి రాజలక్ష్మీలు పాల్గొని తమ సందేశాలు ఇచ్చారు. ఏవరి కష్టాలకు వారే కారణమని, కర్మ సిద్ధాంతం గురించి పత్రీజీ అధ్బుతంగా తెలియజేసారని తటవర్తి రాజలక్ష్మి తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితంలో వినయం, వైరాగ్యం, సేవ, అభ్యాసం, త్యాగం ఉండాలని పత్రీజీ చెప్పేవారని గుర్తుచేసారు. ఆత్మే దైవం అనే విషయాన్ని ఏవరైతే తెలుసుకుంటారో వారికి ప్రపంచంలో తిరుగేవుండదని తెలిపారు. . అనంతరం తటవర్తి వీరరాఘవరావు మాట్లాడుతూ ధ్యాని అనేవాడు ముందు ఆత్మజ్ఞాని కావాలని, ఆ తర్వాత మాస్టర్, ఆతర్వాత ఆచార్యుడు కావాలని సూచించారు. అనంతరం మహేశ్వర మహా పిరమిడ్ ట్రస్ట్ సభ్యులు దామోదర మహాస్వామి, కూకటిపల్లి లక్ష్మీలు, తటవర్తి వీరరాఘవరావు, తటవర్తి రాజలక్ష్మీలను ఘనంగా సత్కరించారు.

# చందవరం బౌద్ధ క్షేత్రానికి వేల సంవత్సరాల చరిత్ర



మహాస్థూపం ప్రధాన గోపురం చుట్టుకొలత 120 అడుగులు ఎత్తు 30 అడుగులు

ప్రకాశం జిల్లాలో ఒకప్పుడు బౌద్ధమతం విలసిల్లిన ప్రాంతాల్లో ఇప్పటికీ ఆ ఆనవాళ్ళు సజీవంగా ఉన్నాయి. చందవరం, మోటుపల్లి, కనపర్తి... ఇలా జిల్లాలోని ఎన్నో చోట్ల బౌద్ధ స్థూపాలు బయటపడ్డాయి. జిల్లాలోని జగన్నాథపురం (చందవరం) బౌద్ధ క్షేత్రానికి వేల సంవత్సరాల చరిత్ర ఉంది. గొప్ప బౌద్ధ ఆరామంగా పేరుగాంచిన గ్రామం చందవరం. దొనకొండ మండలంలో ఉంది. కర్నూలు - గుంటూరు రహదారిలో త్రిపురాంతకం మండలం వెల్లంపల్లి గ్రామానికి 2 కి.మీ.ల దూరాన గుండ్లకమ్మ నది ఒడ్డున వెలసిన ఈ బౌద్ధారామం శాతవాహనుల పాలనలో క్రీ.శ. 2వ శతాబ్ది నాటిది. ఇక్కడ తవ్వకాలలో లభించిన వస్తువులను పరిశోధించిన తర్వాత రేడియోకార్బన్ డేటింగ్' విధానంలో బౌద్ధారామం వయస్సు 2వశాతాబద్దం కాలం నాటిదని నిర్ణయించబడినది. ఇది ఆంధ్రప్రదేశ్ లో నిర్మించబడిన మొదటి బౌద్ధారామంగా నమ్ముతున్నారు. క్రీస్తు పూర్వం రెండో శతాబ్దంలో బౌద్ధ భిక్షువులు క్రీస్తు పూర్వం రెండో శతాబ్దంలో బౌద్ధ భిక్షువులు ఇక్కడ ఆరామాలు నిర్మించుకున్నారని తెలుస్తోంది. ఈ ప్రాంతం సుమారు 800 ఏళ్ల పాటు ధార్మిక కేంద్రంగా, హీనయాన బౌద్ధ క్షేత్రంగా భాసిల్లింది. 1972లో పురావస్తు శాఖ ఈ ప్రాంతాన్ని తన ఆధీనంలోకి తీసుకొని తవ్వకాలు జరిపింది. %ూజ: ఞుఎవఎశీశీని.ఎశీఎ% 200 అడుగుల ఎత్తు కొండ (సింగర కొండ) మీద 200 అడుగుల ఎత్తు కొండ (సింగర కొండ) మీద 130 అడుగుల చుట్టుకొలత, 30 అడుగుల ఎత్తు ఉన్న బౌద్ధ స్థూపం, సుమారు మరో 15 పెద్ద, వందలాది చిన్న స్థూపాలు బయటపడ్డాయి. ఇవన్నీ బ్రహ్మీ వ్రాతలో ఉన్న స్థూపాలు. మహా స్థూపంలో మహాచైత్య 1.6మీ ఎత్తు మహా స్థూపంలో మహాచైత్య 1.6మీ ఎత్తు మరియు 60సెమీ వెడల్పు ఉంటుంది. మహాస్థూపం తక్షశిల (పాకిస్తాన్)లోని ధర్మరాజికా స్థూపాన్ని పోలి ఉంటుంది. మహాస్థూపం పానెల్స్ లైమ్ స్టోన్ తో చేయబడింది. పానెల్స్ మరియు డ్రమ్ విభాగంలో 'బుద్ధుని పాద ముద్రలు' ఉన్నాయి. స్థూపాలు, బోధి చెట్టు మరియు ఇతర కథలతో పాటు జాతక కథలు చెక్కబడి ఉన్నాయి. బౌద్ధ స్థూపం, దాని చుట్టూ బుద్ధుని జీవిత విశేషాలు బౌద్ధ స్థూపం, దాని చుట్టూ బుద్ధుని జీవిత విశేషాలు, హిందూయిజం, జైనిజం మరియు బుద్ధిజం మతసంబంధిత చిత్రించిన శిల్పాలు, అశోకచక్రం ఉన్న శిల్పం, కొన్ని వందల బౌద్ధ భిక్షువుల సమాధులు, వారు విశ్రాంతి తీసుకున్న గదులు, ధ్యాన మందిరాలు, భిక్షువులు కొండపై వినియోగించిన నీరు క్రిందకు వెళ్ళేందుకు నిర్మించిన కాలువ, కొండపై వారు వినియోగించిన రోలు లాంటివి కూడా వీటిలో ఉన్నాయి. ఇవన్నీ పాలరాతితో తయారైనవే. మ్యూజియం ఇక్కడ వాటిలో ప్రధానమైనవి మహాస్థూపం, మాహాచైత్యం, మ్యూజియం . ఇక్కడ బౌద్ధమత సంబంధిత కార్యక్రమాలు చురుకుగా సాగేవి. ఏడాది కిందట గుండ్లకమ్మ నదిలో ఏడాది కిందట గుండ్లకమ్మ నదిలో ఇసుక తీస్తూండగా రెండు పాలరాతి విగ్రహాలు దొరికాయి. ఈ ప్రాంతంలో లభించిన అవశేషాలతో మ్యూజియం ఏర్పాటు చేశారు. ఇక్కడి కొండ శిఖరం మీద రెండస్థుల స్థూపం ఉంది. ఈ ప్రధాన స్థూపం సాంచీలోని బౌద్ధ స్థూపాన్ని పోలి ఉంది. రాష్ట్రంలో అతి పెద్ద బౌద్ధ స్థూపంగా దీనికి పేరుంది. ఈ స్థూపానికి నాలుగు ద్వారాలున్నాయి. ఉత్తర ద్వారంలో ధ్యాన నిమగ్నుడైన బుద్ధుడి పాలరాతి శిల్పం ఉంది. చందవరం బౌద్ధారామం వారణాశి చందవరం బౌద్ధారామం వారణాశి నుండి కంచి వెళ్ళే బౌద్ధ సన్యాసులకు విశ్రాంతి ప్రదేశంగా ఉపయోగించబడింది. స్థూపాలకు చెందిన ఇటుకలు, శిలలు, శిల్పాలు చందవరానికి చెందిన క్రీ.శ 710లో ఆది శంకరాచార్యుడు దక్షిణ భారతయాత్ర చేసిన సందర్భంగా బౌద్ధ ధర్మం, బౌద్ధ స్థూపాలు క్షీణించినందున ఈ స్థూపాలకు చెందిన ఇటుకలు, శిలలు, శిల్పాలు చందవరానికి చెందిన మహాబలేశ్వరాలయ నిర్మాణంలో ఉపయోగించి ఉండవచ్చని కొందరి భావన.నాటి విశ్రాంతి మందిరాలు: బౌద్ధస్థూపం ఉత్తరాన ఉన్న ద్వారంలో ధ్యాన నిమగ్నుడైన బుద్ధుని పాలరాతి శిల్పం ప్రతిష్టించి ఉంది. బౌద్ధుల పగోడాను తలపించే నిర్మాణపు పునాదులు కూడా ఇక్కడ లభించాయి. బౌద్ధ భిక్షులు విశ్రాంతి తీసుకునే మందిరాల పునాదులూ ఈ ప్రాంతంలో ఉన్నాయి. బౌద్ధమతం క్రమంగా క్షీణించడంతో ఇక్కడి బౌద్ధారామాలను కూలగొట్టి, అందులోని శిల్పాలు, రాళ్ళు, మట్టి మొదలైనవాటిని చందవరంలోనే ఉన్న మహాబలేశ్వర ఆలయనిర్మాణానికి ఉపయోగించి ఉంటారని నిపుణుల అంచనా! ప్రకాశం జిల్లా పరిసర ప్రాంతవాసులే ప్రకాశం జిల్లా పరిసర ప్రాంతవాసులే కాకుండా సుదూర ప్రాంతాల నుండి ఈ అమూల్యమైన చందవరం బౌద్ధ స్థూపాన్ని దర్శించుకునేందుకు వస్తుంటారు.ఎలా వెళ్ళాలి?: ఒంగోలుకు 70 కి.మీ. త్రిపురాంతకానికి 10 కి.మీ. దూరంలో ఈ బౌద్ధ క్షేత్రం ఉంది. వాయు మార్గం ప్రకాశం జిల్లాకు దగ్గరలో ఉన్న విమానాశ్రయం విజయవాడ లోని గన్నవరం ఏర్‌పోర్ట్. ఈ ఏర్‌పోర్ట్ దేశీయ ఏర్‌పోర్ట్ , ప్రకాశం నుంచి 150 కి. మీ. దూరంలో ఉన్నది. ఈ ఏర్‌పోర్ట్ కి దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి నిత్యం విమానాలు రాకపోకలు సాగిస్తూనే ఉంటాయి. రైలు మార్గం ప్రకాశంలో రైల్వే స్టేషన్ కలదు. ఈ స్టేషన్ చాలా రద్దీగా ఉంటుంది. ఎందుకంటే చెన్నై నుంచి ఢిల్లీ పోవాలన్న మరియు గుంతకల్ నుంచి గుంటూరు, విజయవాడ, వైజాగ్ పోవలన్న ఈ స్టేషన్ మీద నుంచే వెళ్ళాలి. రోడ్డు మార్గం ఈ ప్రాంతం గుండా జాతీయ రహదారి నెం.5 వెళుతుంది. కనుక వైజాగ్, విజయవాడ, గుంటూరు, చెన్నై తదితర ప్రాంతాల నుంచి రోడ్డు రవాణా సదుపాయాలు బాగానే ఉన్నాయి.














# ఇవి భారతదేశంలోని భారీ చారిత్రక కట్టడాలు






చరిత్ర విషయంకు వస్తే, ఎన్నో గొప్ప సంఘటనలున్నాయి. ఎందుకంటే మొఘల్ కాలం, రాజ్‌పుత్ కాలం మరియు బ్రిటిష్ కాలం నుండి స్వాతంత్ర్యం వచ్చే వరకు ప్రతి చారిత్రక ఎపిసోడ్‌ను భారతదేశం సంరక్షించింది. ప్రతి కాలం ప్రత్యేకమైనదిగా ఇక్కడ కనుగొనవచ్చు. ఈ వ్యాసంలో, ప్రపంచ వారసత్వ సంపద అయిన భారతదేశ చారిత్రక కట్టడాల గురించి ఈ రోజు మీకు తెలియజేస్తున్నాము. మీరు చారిత్రక ప్రేమికులైతే లేదా చరిత్ర కథలకు సంబంధించిన కథలపై మీకు ఆసక్తి ఉంటే, వాటి గురించి తెలుసుకోవడానికి మీకు ఇది ఉత్తమ ఎంపిక. అవును మిత్రులారా, చారిత్రక వారసత్వం గురించి ఇది ప్రత్యేకమైనది, ఇక్కడ మనం చూడాలనుకుంటున్న వారసత్వపు పురాతన కట్టడాల గురించి ఇప్పటి వరకు ఎవరో చెప్పినప్పుడు విని ఉంటారు. కాబట్టి ఇలాంటి కథలు, కట్టడాల గురించి వినడం మాత్రమే కాదు, ఈ కథలలోని ఈ చారిత్రాత్మక భవనాలు ఎందుకు నిర్మించబడ్డాయో తెలుసుకుందాం. వారణాసి ఘాట్, వారణాసి హిందూ మతస్తులకు వారణాసి చాలా పవిత్రమైన ప్రదేశం, ఇక్కడ భూమిలో మోక్షం లభిస్తుంది. ఇది భారతదేశంలోనే కాదు, ప్రపంచం మొత్తంలో తన స్వంత గుర్తింపును కొనసాగిస్తోంది. వారణాసి చాలా పురాతన నగరం కాబట్టి ఈ ఘాట్ కూడా చారిత్రక వారసత్వం పొందింది. ఇక్కడి పవిత్ర గంగానదిలో మునిగితే పాపాలన్నీ కొట్టుకుపోతాయని నమ్ముతారు. నిజానికి, ఈ ఘాట్ల రాత్రి సమయంలో మిరుమిట్లుగొలిపే విద్యుత్ దీపకాంతులతో చూడటం చాలా గొప్పగా ఉంటుంది. గోల్డెన్ టెంపుల్, అమృత్సర్ హర్మిందర్ సాహిబ్ అని పిలువబడే గోల్డెన్ టెంపుల్ ప్రపంచ ప్రసిద్ధ చారిత్రక భవనాలలో ఇది ఒకటి. ఇది ప్రతి సంవత్సరం వేలాది మంది పర్యాటకులను ఆకర్షిస్తుంది. ఈ విలాసవంతమైన ఆలయాన్ని 16 వ శతాబ్దంలో శిఖాల 5 వ గురువు గురు అర్జున్ దేవ్ జీ నిర్మించారు. అలాగే, 19 వ శతాబ్దంలో, ఈ ఆలయ పైకప్పును 400 గ్రాముల బంగారంతో తయారుచేశారు, దాంతో దీనికి గోల్డెన్ టెంపుల్ అనే పేరు వచ్చింది. ఈ ఆలయ పైకప్పుపై బంగారాన్ని మహారాజా రంజిత్ సింగ్ వేశారు. మహాబోధి ఆలయం, బోద్ద గయ గౌతమ బుద్ధుడు జ్ఞానోదయం పొందిన ప్రదేశం మరియు అదే ప్రదేశం మహాబోధి ఆలయం. నేడు ఇది బౌద్ధమతస్తులకు ముఖ్యమైన తీర్థయాత్ర. ఇది భారీ హెరిటేజ్ ఆర్కిటెక్చర్ నమూనా, దీని శిల్పం మిమ్మల్ని మంత్రముగ్ధులను చేస్తుంది. ఇది పురాతన బౌద్ధ దేవాలయాలలో ఒకటిగా నమ్ముతారు. ఇది ఇప్పటికీ దాని స్వంత కీర్తితో నిలుస్తుంది. బ్రహదీశ్వర్ ఆలయం, తంజావూరు తమిళ నిర్మాణంలో నిర్మించిన ఈ భారీ ఆలయం చోళులు చేసిన అద్భుతమైన పురోగతికి సజీవ ఉదాహరణ. భారతదేశంలో అతిపెద్ద ఆలయంగా ఉండటంతో పాటు, ఈ భారతీయ కళాత్మక శైలి శివుడికి అంకితం చేయబడిన ఆధ్యాత్మిక శైలులలో ఒకటి. ఈ నిర్మాణ ఆలయాన్ని రాజరాజ చోళ నిర్మించారు. ఈ ఆలయంలో నందిని సందర్శించదగినది. విక్టోరియా మెమోరియల్, కోల్‌కతా ఈ స్మారక చిహ్నం బ్రిటిష్ పాలన ముగింపు మరియు బ్రిటిష్ శకం చిహ్నంగా నిర్మించబడింది. ఈ స్మారక చిహ్నంలో ఇప్పటికీ రాజ కుటుంబం మరియు రాజ కుటుంబంతో సంబంధం ఉన్న వ్యక్తుల కొన్ని అవశేషాలు ఉన్నాయి, వీటిని మీరు చూడవచ్చు. మీరు వారి బట్టలు మరియు వారి జీవన అలవాట్లను ఇక్కడ చూడవచ్చు. రాజ కుటుంబానికి చెందిన కొన్ని చిత్రాలు కూడా ఇక్కడ ఉన్నాయి. తాజ్ మహల్ %ూజ%: వికీమీడియా తాజ్ మహల్ ప్రపంచంలోని ఏడు అద్భుతాలలో ఒకటిగా పరిగణించబడుతుంది, ఇది దేశంలో అత్యంత ప్రాచుర్యం పొందిన పర్యాటక ఆకర్షణ. ప్రేమకు చిహ్నంగా, తాజ్ మొఘల్ చక్రవర్తి షాజహాన్ తన రాణి ముంతాజ్ కోసం నిర్మించారు. ఇది భారతీయ, పెర్షియన్ మరియు ఇస్లామిక్ నిర్మాణ శైలుల ఉత్తమ లక్షణాల కలయికకు గొప్ప ఉదాహరణ. 1632 నుండి, దీని నిర్మాణం 21 సంవత్సరాలలో వేలాది మంది హస్తకళాకారులు, చేతివృత్తులవారు మరియు మసాన్లచే 1653 లో పూర్తయింది. రాజభవనంలో ఆకర్షణకు కేంద్ర బిందువు అతని భార్య సమాధి. చదరపు ప్లాట్‌ఫాంపై నిర్మించిన, తెల్లని పాలరాయి సమాధి ఒక వంపు గోపురం కింద నిలుస్తుంది మరియు వంపు గేటు ద్వారా చేరుకోవచ్చు. నిస్సందేహంగా, తాజ్ మహల్ ప్రపంచ వారసత్వం ప్రదేశాలలో ఒకటిగా విశ్వవ్యాప్తంగా ఆరాధించబడిన కళాఖండాలలో ఒకటి. సూర్య దేవాలయం %ూజ: దీఅఝింప్త్రీఃస% ఒడిశాలోని కోనార్క్ ప్రధాన ఆకర్షణలలో కోనార్క్ సూర్య ఆలయం ఒకటి. ఈ ఆలయం 13 వ శతాబ్దంలో నిర్మించబడింది మరియు గతంలో ఆలయంపై అనేక దాడుల కారణంగా శిథిలావస్థలో ఉంది, అయినప్పటికీ ఇది ఒడిశాలో ఎక్కువగా సందర్శించే ప్రదేశాలలో ఒకటి. ఈ ఆలయం సూర్య దేవునికి అంకితం చేయబడింది మరియు ఏ మతం చెందినవారినైనా లేదా సమాజానికి చెందిన భక్తులను ఆలయం లోపలకు అనుమతిస్తారు. ఆలయ ఆకారం విలాసవంతంగా చెక్కిన రాతి చక్రాలు, స్తంభాలు మరియు గోడలతో కూడిన భారీ రథం. ప్రస్తుతం నిర్మాణంలో ప్రధాన భాగం శిథిలావస్థలో ఉంది. ఈ ఆలయం యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశం. ఎర్ర కోట పిసి: మైఖేల్ క్లార్క్ పర్యాటక ఆకర్షణలలో ఢిల్లీలోని ఎర్రకోట ఒకటి. ఎర్రకోట పర్యటన మీకు దేశభక్తిని కలిగిస్తుంది. ఈ కోట మొఘల్ శకం నిర్మాణ అద్భుతాలలో ఒకటి. ఇది యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా హోదా పొందిన భారతదేశంలోని స్మారక కట్టడాలలో ఒకటి. దీనికి 2007 లో ఈ ప్రత్యేకత లభించింది. స్వాతంత్ర్యానంతరం బ్రిటిష్ వారు కోటను నాశనం చేసినప్పటికీ, అధికారులు ఎర్రకోటలోని మిగిలిన భాగాలను సంరక్షించగలిగారు. ఎర్రకోట గురించి ఈ ఆసక్తికరమైన విషయాలు, దాని గొప్ప కాలాన్ని మరియు దాని శక్తివంతమైన చరిత్రను వర్ణిస్తాయి! కుతుబ్ మినార్ %ూజ: ఎష్ట్రశీజూతీ% కుతుబ్ మినార్, ప్రారంభ ఇండో-ఇస్లామిక్ నిర్మాణ శైలిలో నిర్మించిన స్మారక చిహ్నం, ప్రపంచవ్యాప్తంగా ఎత్తైన ఇటుక మినార్. అనేక ఇతర ప్రధాన ఆకర్షణల చుట్టూ, కుతుబ్ మినార్ దేశం ప్రగల్భాలు పలుకుతున్న ఇతర ఆకర్షణలలో ఇప్పటికీ ఎత్తుగా ఉంది. కుతుబ్ కాంప్లెక్స్ లోపల ఉన్న ఐరన్ పిల్లర్ దాని దాచిన గుణాలు మరియు దానికి సంబంధించిన రహస్యాలకు ప్రసిద్ధి చెందింది. కుతుబ్ మినార్ టవర్ లోపల 379 మెట్లు ఉన్నాయి, ఇది పైకి దారితీస్తుంది. మొత్తం నిర్మాణం ఎరుపు మరియు బఫ్ ఇసుకరాయిని ఉపయోగించి నిర్మించబడింది. దానిలో చెక్కిన ఖురాన్ లోని శ్లోకాలు కూడా ఉన్నాయి. కుతుబ్ మినార్ ఒక వైపుకు కొద్దిగా వంగి ఉంటుంది. ఈ వంపు సంవత్సరాలుగా నిర్మాణంలో చేసిన చేర్పులు మరియు పునర్నిర్మాణాల సంఖ్య కారణంగా ఉంది. కుతుబ్ మినార్ యొక్క ప్రతి అంతస్తు చుట్టూ పొడుచుకు వచ్చిన బాల్కనీలు ఉన్నాయి. ఆ ప్రదేశంలో సుమారు 27 దేవాలయాలు ఉన్నాయని, వీటిని ఆక్రమణదారులు నాశనం చేశారని చెబుతారు. ఈ అద్భుతమైన స్మారక చిహ్నం దృశ్యం మిమ్మల్ని భారతదేశ గొప్ప చరిత్రకు తీసుకువెళుతుంది. ఆగ్రా కోట పిసి: ఫైడ్ వాస్తు శైలి, డిజైన్ మరియు ఎరుపు రంగులకు సంబంధించి ఢిల్లీలోని దిగ్గజ మరియు సంకేత ఎర్రకోటకు ముందస్తుగా ఎర్ర కోట అని కూడా పిలువబడే ఆగ్రా కోట. రెండు భవనాలు ఎర్ర ఇసుకరాయితో నిర్మించబడ్డాయి. ఢిల్లీ ఎర్ర కోట పర్యాటకులు దగ్గరికి వచ్చిన వెంటనే ఇది ఎందుకు గుర్తు చేస్తుందో ఇది వివరిస్తుంది. మీరు ఆగ్రా కోట నుండి తాజ్ మహల్ అద్భుతమైన దృశ్యాన్ని కూడా చూడవచ్చు! 94 ఎకరాల ఈ కోట యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశం మరియు ఆగ్రా తప్పక చూడవలసిన ఆకర్షణలలో ఒకటి. ఎరుపు ఇసుకరాయి నుండి పూర్తిగా నిర్మించబడిన ఈ విస్తారమైన నిర్మాణం ఆకాశం యొక్క మృదువైన ఆకాశానికి వ్యతిరేకంగా నిలుస్తుంది. కోట ప్రాంగణంలో మొఘలుల యొక్క సున్నితమైన నిర్మాణాలు ఉన్నాయి. ఈ కట్టడాలలో ప్రతి ఒక్కటి విశేషమైన చేతిపని మరియు అలంకారాలను కలిగి ఉంది, ఇది ఈ ప్రదేశం ప్రతి చరిత్ర మరియు వాస్తుశిల్పి ప్రేమికులకు ఆనందాన్ని ఇస్తుంది.









# కూటమి తప్పుడు ప్రచారం వల్లే ఓడాం

## జైల్లో పెట్టుకుంటావా పెట్టుకో...చూసుకుంటాం - పార్టీ సమావేశంలో మాజీమంత్రి రోజా సవాల్

**నగరి:**ఎన్నికల్లో తప్పులు చేసి మనం ఓడిపోలేదు.. కూటమి ప్రభుత్వ తప్పుడు ప్రచారం వల్ల ఓడిపోయాం అని మాజీ మంత్రి, నటి రోజా అన్నారు. ఈసారి కచ్చితంగా మన ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది అని పార్టీ శ్రేణులకు ఆమె ధైర్యం చెప్పారు. ఈ మేరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కీలక నేత ఆర్కే రోజా మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం నగరిలో జరిగిన వైఎస్సార్ సిపి పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ఏపీ సిఎం చంద్రబాబునుద్దేశించి 'జైల్లో పెడతావా..? పెట్టుకో.. కేసులు పెడతావా? పెట్టుకో.. ఉద్యోగాలు తీసేస్తావా తీసేసెయ్..! ' అని సవాల్ విసిరారు. మళ్లీ మా ప్రభుత్వం వస్తుంది.. వడ్డీతో సహా తిరిగి ఇస్తామని' ఆమె కూటమి ప్రభుత్వాన్ని ఆమె హెచ్చరించారు. ఈ ప్రభుత్వ హయాంలో ఇబ్బందులు పడ్డ కార్యకర్తల పేర్లను గుడ్ బుక్‌లో రాసి పెట్టుకుంటాం.. వారిని గుర్తుపెట్టుకుంటామని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మన ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఉద్యోగస్తులందరూ ఎగిరెగిరి పడ్డారు.. మన ప్రభుత్వాన్ని దించేంతవరకు ఉద్యోగులందరూ కంకణం కట్టుకొని పనిచేశారు. ఇప్పుడు ఈ ప్రభుత్వంలో వారే నరకయాతన అనుభవిస్తున్నారు. పవన్ కల్యాణ్‌కు, చంద్రబాబుకు, లోకేష్ కు మాత్రమే ఉద్యోగాలు వచ్చాయి. ఏపీ యువతకు ఉద్యోగాలు రాలేదు రోజా ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా ఆమె.. మనం తప్పులు చేసి ఓడిపోలేదు.. ఆరు నెలల్లోనే కూటమి ప్రభుత్వం ఆలీబాబా ఆరడజను దొంగల్లా మారిందని విమర్శించారు. ఏపీ ప్రజలకు నరకం అంటే ఎంటో కూటమి ప్రభుత్వం చూపిస్తుందన్నారు.. జగన్‌ను ఓడించి తప్పుచేశామని ప్రజలు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు.. పశ్చాత్తాప పడుతున్నారని వ్యాఖ్యానించారు.. సంపద సృష్టిస్తా అని చెప్పిన చంద్రబాబు అప్పుల మీద అప్పులు సృష్టిస్తున్నారు? ఎన్నికల ప్రచారంలో పచ్చ చొక్కాలు వేసుకుని, పచ్చ చీరలు కట్టుకుని నీకు 15 వేలు నీకు 15 వేలు అంటూ టిడిపి నేతలు అబద్ధాలు చెప్పారని ఆమె మండిపడ్డారు. జగన్ బిజినెస్ మాన్ గా, పార్టీ అధినేతగా, ఫ్యామిలీ మెన్ గా సక్సెస్ అయిన వ్యక్తి అని ఆమె అభివర్ణించారు. మరోవైపు పార్టీ కీలక నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఉద్దేశించి మన పార్టీలోని కొందరు చేసిన దిగజారుడు రాజకీయాల వల్ల ఎప్పుడూ అత్యధిక స్థానాలు గెలిచే జిల్లాలో ఈసారి గెలవలేకపోయామన్నారు. వచ్చే ఎన్నికల్లో జిల్లా అధ్యక్షుడిగా భుమన కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కుప్పంతో సహా 14 స్థానాలను గెలుస్తామని రోజా ధీమా వ్యక్తం చేశారు.



# అప్రమత్తతే అంటువ్యాధుల కట్టడికి సరైన ఔషధం !



కోవిడ్-19 మహా విపత్తు ప్రపంచ మానవాళికి కఠినమైన గుణపాఠం నేర్పింది. చైనాలో బయట పడిన కరోనా వైరస్ గంటల్లో ప్రపంచాన్ని కమ్మేసింది. అంటువ్యాధులకు దేశ సరిహద్దులు తెలియవు, వయోపరిమితులను సహితం లెక్క చేయవు. పిల్లలను, మహిళలను సహితం వదిలి పెట్టడం లేదు. ఎనిమిది బిలియన్లకు పైగా ప్రపంచ జనాభా ఇంట్లో కూర్చొని జగజగ వణికి పోయింది. కరోనా వైరస్ అంటువ్యాధి లక్షల ప్రాణాలను బలి తీసుకుంది. కరోనా విపత్తు నేర్పిన పాఠాన్ని విశ్లేషించిన ఐరాస 27 డిసెంబర్ 2000 రోజున నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో అంటువ్యాధుల కట్టడి, ఆరోగ్య సంరక్షణ పద్ధతులు, వ్యాధి నిర్ధారణ, చికిత్స విధానాలు లాంటి అంశాలను చర్చించడానికి ప్రతి ఏట 27 డిసెంబర్ రోజున ప్రపంచవ్యాప్తంగా "అంతర్జాతీయ అంటువ్యాధుల సంసిద్ధత దినం లేదా ఇంటర్నేషనల్ డే ఆఫ్ ఎపిడెమిక్ ప్రిపేర్డ్‌నెస్"ను పాటించారని నిర్ణయించింది. గతంలో కలరా, ఎబోలా, మీసిల్స్, మలేరియా, హెచ్ఐవి-ఎయిడ్స్, పోలియో, క్షయ లాంటి వ్యాధులు ప్రపంచ జనాభాను తీవ్రంగా వణికించాయి. అంటువ్యాధులు, మహమ్మారి మహా విపత్తులు నేడు ప్రపంచాన్ని కుదిపేస్తున్నాయి, రానున్న రోజుల్లో తీవ్ర ప్రభావాన్ని చూపనున్నాయని వింటున్నాం. వ్యక్తి నుంచి అంతర్జాతీయ స్థాయి వరకు సమైక్య సహకారంతోనే అంటువ్యాధుల కట్టడి: అంటువ్యాధులు ఎగిసి పడినపుడు వాటి కట్టడి మార్గాలు, నిర్ధారణ పద్ధతులు, సమర్థవంతమైన పర్యవేక్షణ, సత్వర వైద్య చికిత్సలు లాంటి అంశాలను అవగాహన పరచడానికి అంతర్జాతీయ అంటువ్యాధుల సణసిద్ధత దినం నిర్వహించడం 2000 తర్వాత ఆనవాయితీగా మారింది. ముసురుకుంటున్న అంటువ్యాధులను కట్టడి చేయడానికి అంతర్జాతీయ సంస్థలు, ప్రజారోగ్య వ్యవస్థలు, పౌర సమాజం, ప్రతి వ్యక్తి సంసిద్ధంగా, సంఘీభావంతో ఉంటూ సమైక్యంగా పోరాడవలసి ఉందని తెలుసుకోవాలి. అంటువ్యాధులు ప్రబలడంతో దేశాల సామాజిక, ఆర్థిక అభివృద్ధులు దీర్ఘకాలికంగా చితికి పోవడం జరుగుతున్నది. అంతర్జాతీయ స్థాయి నుంచి కుటుంబం వరకు అందరూ అంటువ్యాధుల నిర్మూలనకు కృషి చేయాలి. అంటువ్యాధుల జననం, విస్తరించడం, తీవ్ర ప్రభావాలను చూపడం బహు ముఖీన కోణంలో అర్థం చేసుకోవాలి. పర్యావరణ విధ్వంసం, జీవవైవిధ్యతకు విఘాతం కలిగించడం, వన్య సాదు జంతువుల సంరక్షణ, వ్యక్తిగత ఆరోగ్యం లాంటివి ఒకదాని మీద మరొకటి ఆధారపడి ఉంటున్నాయి.

**విస్తరిస్తున్న జునోటిక్ వ్యాధులు:**

మానవులకు సంబంధించిన అంటువ్యాధుల్లో 60 - 75 శాతం వరకు జునోటిక్ (జంతువుల నుంచి సంక్రమించే వ్యాధులు) వ్యాధులుగా గుర్తించారు. అంటువ్యాధుల వ్యాప్తి మనిషి, పర్యావరణం, జంతువుల మధ్య సంబంధాన్ని రుజువు చేస్తున్నాయి. ప్రపంచవ్యాప్త సహకారం కేంద్రంగా "వన్ హెల్త్ అప్రోచ్" ద్వారా దేశ సరిహద్దులను దాటి సమైక్యంగా వ్యాధికారక సుక్ష్మజీవులపై యుద్ధం ప్రకటించాల్సి ఉన్నది. మానవాళి శ్రేయస్సే లక్ష్యంగా సురక్షిత నీరు, శక్తి వనరులు, ఆహారం, వాతావరణ మార్పులు లాంటి అంశాల్లో బహుముఖీన స్థాయిలో సానుకూల చర్యలు తీసుకోవాలి. పర్యావరణ వ్యవస్థలను విధ్వంసం చేయడం, అక్రమ వన్యప్రాణుల వ్యాపారాలు, సాదు జంతువుల పెంపకాల్లో అవలక్షణాలు, మానవాళి అనాలోచిత జీవన విధానాలు లాంటివి అంటువ్యాధులు రెచ్చిపోవడానికి కారణం అవుతున్నాయి. వాతావరణ ప్రతికూల మార్పులు, జీవవైవిధ్య నష్టాలను కట్టడి చేయడానికి సుస్థిర వ్యవసాయ పద్ధతులు, వన్యప్రాణులతో సంబంధాలు, సాదు జంతువుల సంరక్షణలు, నేల ఎడారీకరణ సమస్యలు, వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకాల్లో ప్రతిబంధకాలు, ఆహార ఉత్పత్తుల వినియోగ అవలక్షణాలు, వ్యాధికారక పరాన్నజీవులు లాంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని సరైన ముందడుగు వేస్తేనే అంటువ్యాధులపై యుద్ధంలో మనిషి విజేత కాగలడని తెలుసుకొని బుద్ధితో బతుకులు కొనసాగిద్దాం.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి,**
**9949700037**

# సీపీఐ పార్టీ 100 వసంతాల

# సంబరాలు

- అట్టడుగు వర్గాల పీడిత ప్రజల కోసం 100 ఏళ్ల అలుపెరుగని పోరాటం
- చేవెళ్లలో ఘనంగా ఆవిర్భవ వేడుకలు
- సిపిఐ పార్టీరాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి



**చేవెళ్ల డిసెంబర్ 26 (నినాదం న్యూస్):** బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం 100 సంవత్సరాలు అదొక పేరుగాని పోరాటం చేసిన ఏకైక పార్టీ సిపిఐ పార్టీ అని రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రామస్వామి అన్నారు. సిపిఐ పార్టీ ఏర్పడి 100 వసంతాల నేపథ్యంలో చేవెళ్ల మండల కేంద్రంలో మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి అధ్యక్షతన భారత కమ్యూనిస్టు పార్టీ 100 వసంతాల జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రామస్వామి హాజరై సిపిఐ జెండాలను చేవెళ్ల మండల కేంద్రంలో, భూ పోరాట కేంద్రం సిపిఐ కాలనీ పేస్ 2లో మరియు మల్లారెడ్డి గూడెం గేటు దగ్గర ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ఏర్పాడ్డ మొట్టమొదటి రాజకీయ పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ 1925 డిసెంబర్ 26న పుట్టిన సీపీఐ ప్రజల సమస్యల పరిష్కారం కోసం.. అలుపెరుగని పోరాటాలు చేసిన ఏకైక పార్టీ అని పేర్కొన్నారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం సాగించి, గులాము బతుకొద్దంది.. గుతుప లందుకోమంది... బనిస బతుకొద్దంది.. బందూకై పేలింది... దొరల బురుజుల చుట్టూ బరిసెలతో బరిగీసింది రజాకార్లతో నాడు రణం జేసి గెలిచింది... వెట్టి బతుకులను తట్టి లేపినది.. శిస్తు కట్టబోమని కుస్తీ బట్టినది, నైజామోన్ని తరిమికొట్టినది రెపరెపలాడే ఎర్రజెండా.. ఎదిరించి పోరాడే జెండా. నైజాం రాజరిక వ్యవస్థను నిర్మూలించడంతో పాటు దున్నేవాడికి భూమి నినాదంతో లక్షలాది ఎకరాలు భూమిలేని పేదలకు భూ పంపిణి చేసిన ఘనత భారత కమ్యూనిస్టు పార్టీ కి వుంది. అసమానతలు లేని సమాజ నిర్మాణ కోసం అశేష త్యాగాలు చేసిన చరిత్ర కమ్యూనిస్టులది.లి పీడిత ప్రజల కోసం వెలలేని త్యాగాలు చేసింది. లిదున్నేవాడికి భూమి నినాదంతో లక్షలాది ఎకరాలు పేదలకు పంచిందిలి నిజాం రాచరికాన్ని రద్దు చేయడంలో కీలక భూమిక వహించింది. బ్యాంకులను జాతీయం చేయడంలో ప్రధాన పాత్ర పోషించింది ప్రభుత్వ సంస్థల ఏర్పాటులో అగ్రగామిగా నిలిచింది.నేడు 99వ వసంతంలోకిలి అడుగు పెట్టిన సందర్భంగా ఎర్రజెండా రెపరేపలాడే విధంగా కృషి చేస్తున్న పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని కొనియాడారు అదేవిధంగా100 వసంతాల భారత కమ్యూనిస్టు పార్టీ కేకును కట్ చేసి స్వీట్లు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ప్రభులింగం ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ మీకేమి జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల ఏఐకేఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సుధాకర్ గౌడ్, మొయినాబాద్ మండల పార్టీ కార్యదర్శి కే శ్రీనివాస్ గీత పని వాళ్ళ సంఘం మండల కార్యదర్శి కృష్ణ గౌడ్ ఏఐటియుసి మండల అధ్యక్షుడు శివ యాదగిరి జిల్లా కౌన్సిల్ సభ్యురాలు మీనాక్షి లలిత వెంకటమ్మ రమాదేవి శ్రీకాంత్ పెంటయ్య కృష్ణ చారి పోచయ్య తదితరులు పాల్గొన్నారు




# భారీ స్కోరు దిశగా ఆసీస్

## 6 వికెట్లకు 311 పరుగులు చేసిన ఆస్ట్రేలియా

ఎంసీజీ వేదికగా భారత్, ఆస్ట్రేలియా  జట్ల మధ్య ఆరంభమైన నాలుగో టెస్టు తొలి రోజ ఆట ముగిసింది. టాస్ నెగ్గిన ఆస్ట్రేలియా తొలుత బ్యాటింగ్ కు దిగింది. తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఆస్ట్రేలియా తమ తొలి ఇన్నింగ్స్ లో 86 ఓవర్లలో 6 వికెట్లకు 311 పరుగులు చేసింది. స్టీవ్ స్మిత్ (68 బ్యాటింగ్‌బీ 5 ఫోర్లు, 1 సిక్స్), ప్యాట్ కమిన్స్ (8 బ్యాటింగ్‌బీ ఫోర్) క్రీజులో ఉన్నారు. భారత బౌలర్లలో జస్ ప్రీత్ బుమ్రా 3 వికెట్లతో మెరిశాడు. సుందర్, జడేజా, ఆకాశ్ దీప్ లకు తలా ఒక వికెట్ లభించింది. మార్నస్ లబుషేన్ (72బీ 7 ఫోర్లు) తొలి రోజు ఆటలో టాప్ స్కోరర్ గా నిలిచాడు. డెబ్యూ కుర్రాడు స్యామ్ కాన్ స్టాస్ (60బీ 6 ఫోర్లు, 2 సిక్సర్లు), ఉస్మాన్ ఖవాజ (57బీ 6 ఫోర్లు) అర్ధ సెంచరీలతో రాణించారు. టాస్ గెలిచిన ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్ బ్యాటింగ్ ఎంచుకున్నాడు.

10వ ఓవర్ వరకు నెమ్మదిగా సాగిన ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ ఆ తర్వాత ఊపందుకుంది. కాన్ స్టాస్ ను తన భుజంతో కోహ్లీ బలంగా ఢీ కొట్టడంతో ఒక్కసారిగా గ్రౌండ్ లో వాతావరణం మారిపోయింది. అప్పటి వరకు ఒకలా ఆడుతున్న కాన్ స్టాస్ ఆ తర్వాత మరింత రెచ్చిపోయాడు. బౌండరీల వర్షం కురిపించాడు. దాంతో ఆస్ట్రేలియా ఓవర్ కు 5కు పైగా పరుగులతో రన్స్ సాధించింది. ఒక దశలో ఆస్ట్రేలియా 19 ఓవర్లలోనే 89 పరుగులు చేసింది. దాంతో రోహిత్ శర్మ జడేజాను రంగంలోకి దించాడు. అర్ధ సెంచరీ చేసిన కాన్ స్టాస్ జడేజా బౌలింగ్ లో అవుటయ్యాడు. అనంతరం లబుషేన్, ఖవాజ స్కోరు బోర్డును ముందుకు నడిపించాడు. అర్ధ సెంచరీ అనంతరం ఖవాజా కూడా అవుటయ్యాడు. మార్నస్ లబుషేన్, స్టీవ్ స్మిత్ లు కూడా రెచ్చిపోయి ఆడారు. వీరిద్దరు వేగంగా ఆడటంతో స్కోరు బోర్డు రాకెట్ వేగంతో దూసుకెల్లింది. సెంచరీ చేసేలా కనిపించిన లబుషేన్ భారీ షాట్ ఆడే క్రమంలో అవుటయ్యాడు. ఇక ఇక్కడి నుంచి భారత్ బౌన్స్ బ్యాక్ అయ్యింది. ఒక దశలో ఆస్ట్రేలియా 237/2తో నిలిచింది. అయితే లబుషేన్ అవుటయ్యాక వెంట వెంటనే వికెట్లు పడ్డాయి. ట్రావిస్ హెడ్ (0), మిచెల్ మార్ష్ (4) అలా వచ్చి ఇలా వెళ్లారు. అలెక్స్ క్యారీ (31) మంచి ఇన్నింగ్స్ ఆడాడు. అయితే క్యారీ అవుటయ్యాక కమిన్స్ తో కలిసి మరో వికెట్ పడకుండా స్మిత్ ఆటను ముగించాడు. అయినప్పటికీ మూడో సెషన్ లో భారత్ 4 వికెట్లు తీసి ఆస్ట్రేలియాను కట్టడి చేసింది. అయితే ఆస్ట్రేలియా 135 పరుగులు సాధించింది. ఇక రెండో రోజు ఆటలో స్టీవ్ స్మిత్



కీలకం కానున్నాడు. అతడు నిలబడితే మాత్రం ఆసీస్ స్కోరు 400 దాటడం ఖాయం. ముఖ్యంగా వరల్డ్ క్లాస్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాపై ర్యాంప్ షాట్స్‌తో విరుచుకుపడ్డాడు. 2021 నుంచి టెస్ట్‌ల్లో ఒక్క సిక్స్ కూడా ఇవ్వని బుమ్రా.. సామ్ కోన్‌స్టాస్ రివర్స్ స్కూప్ షాట్స్ ధాటికి ఈ మ్యాచ్‌లో సమర్పించుకున్నాడు. దాదాపు 4,483 బంతుల తర్వాత బుమ్రా బౌలింగ్‌లో సిక్స్ నమోదైంది. అటాకింగ్ గేమ్‌తో బుమ్రాను బ్యాక్ ఫుట్‌లో పెట్టిన సామ్ కోన్‌స్టాస్.. మిగతా బౌలర్లపై కూడా అదే రీతిలో విరుచుకుపడ్డాడు. దాంతో సహనం కోల్పోయిన విరాట్ కోహ్లీ..

ఈ 19 ఏళ్ల కుర్రాడిని కవ్వించే ప్రయత్నం చేశాడు. ఓవర్ మధ్యలో అతనికి ఎదురుగా నడిచిన కోహ్లీ.. సామ్ కోన్‌స్టాస్ భుజాన్ని బలంగా ఢీకొట్టాడు. ఆ తర్వాత అతనిపై నోరు పారేసుకున్నాడు. ఉస్మాన్ ఖవాజా, అంపైర్లు జోక్యం చేసుకొని గొడవ జరగకుండా చూసుకున్నారు. కోహ్లీ కవ్వింపులకు సామ్ కోన్‌స్టాస్ బ్యాట్‌తోనే బదులిచ్చాడు. ఏ మాత్రం ఏకాగ్రత కోల్పోకుండా దూకుడుగా బ్యాటింగ్ చేశాడు. కోహ్లీ కవ్వింపుల తర్వాత బుమ్రా వేసిన 11వ ఓవర్‌లో కోన్‌స్టాస్ వరుసగా 4, 0, 2, 6, 4, 2 బాది 18 పరుగులు పిండుకున్నాడు. విరాట్ కోహ్లీ ఓవరాక్షన్ కారణంగా జస్‌ప్రీత్ బుమ్రా బలయ్యాడు. 19 ఏళ్ల కుర్రాడి పట్ల కోహ్లీ వ్యవహరించిన తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కోహ్లీపై ఐసీసీ కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంది. మ్యాచ్ ఫీజులో కోతతో పాటు ఓ డీ మెరిట్ పాయింట్ కూడా విధించవచ్చు. వరల్డ్ బెస్ట్ బ్యాటర్ అయిన కోహ్లీ.. అరంగేట్ర ప్లేయర్ ఆటను అభినందించాల్సింది పోయి.. కవ్వింపులకు పాల్పడటం సరికాదని మాజీ క్రికెటర్లు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు కోహ్లీ అభిమానులు మాత్రం అతనికి అండగా నిలుస్తున్నారు. 19 ఏళ్ల కుర్రాడైన ప్రత్యర్థి ఆటగాడేనని, జట్టు విజయం కోసం కొన్ని సార్లు మైండ్ గేమ్ కూడా ఆడాల్సి ఉంటుందని, కోహ్లీ అదే చేశాడని సమర్థిస్తున్నారు. ప్రస్తుతం ఈ గొడవకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.

### మొదటి రోజు అర గంట పొడిగింపు..

మొదటి రోజు ఆటను అరగంట పాటు పొడిగించారు. మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్  లో భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా బాక్సింగ్ డే టెస్ట్ ఉదయం 5 గంటలకు ప్రారంభమైంది. నిర్ణీత 90 ఓవర్లు వేయాల్సి ఉండగా వేయలేదు. దీంతో 90 ఓవర్లు పూర్తి చేయడానికి అదనంగా 30 నిమిషాలు పొడిగించారు. 90 ఓవర్లు సమయానికి పూర్తి కానప్పుడు ఇది ప్రామాణిక పద్ధతి అని చెబుతున్నారు. వర్షం లేదా ఏదైనా ఇతర అంతరాయాలు ఏర్పడినప్పుడు కూడా మ్యాచ్ సమయాన్ని పొడిగించవచ్చని నిపుణులు చెబుతున్నారు. నాలుగో టెస్ట్ మొదటి సెషన్ ఉదయం 5:00 గంటలకు ప్రారంభమై 7 గంటల వరకు కొనసాగుతోంది. 7 గంటల నుంచి 7:40 భోజన సమయం ఉంటుంది. రెండవ సెషన్ 7:40 గంటల నుంచి 9:40 వరకు ఉంటుంది. 9:40 నుంచి 10 గంటల వరకు టీ బ్రేక్ ఉంటుంది. మూడో సెషన్ 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సాగుతుంది.

## ఛాంపియన్స్ ట్రోఫీ 2025

## పూర్తి షెడ్యూల్ విడుదల


**ఫిబ్రవరి 23న దుబాయ్ వేదికగా భారత్, పాకిస్థాన్ మధ్య మ్యాచ్**

**భారత అన్ని మ్యాచ్ లన్ని యూఏఈలోనే..**

**లాహోర్‌లో ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫైనల్ మ్యాచ్**

ఛాంపియన్స్ ట్రోఫీ 2025 పూర్తి షెడ్యూల్ విడుదల చేయబడింది. ఫిబ్రవరి 23న దుబాయ్ వేదికగా భారత్, పాకిస్థాన్ మధ్య మ్యాచ్ జరగనుంది. టోర్నీలో తొలి మ్యాచ్ బంగ్లాదేశ్‌తో జరగనుంది. ఈ మ్యాచ్ కూడా దుబాయ్‌లో జరగనుంది. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు హైబ్రిడ్ మోడల్ కోసం యూఏఈని ఎంచుకుంది. అందువల్ల.. భారత జట్టు తన అన్ని మ్యాచ్‌లను యూఏఈలో ఆడుతుంది. ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫైనల్ మ్యాచ్ లాహోర్‌లో జరగనుంది. అయితే భారత జట్టు ఫైనల్‌కు చేరితే దుబాయ్‌లో ఆడనుంది. ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా తొలి మ్యాచ్ పాకిస్థాన్, న్యూజిలాండ్ జట్ల మధ్య జరగనుంది. ఈ మ్యాచ్ ఫిబ్రవరి 19న కరాచీలో జరగనుంది. ఆ తర్వాత భారత్, బంగ్లాదేశ్ మధ్య మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ ఫిబ్రవరి 20న జరగనుంది. ఆఫ్ఘనిస్థాన్ తొలి మ్యాచ్ దక్షిణాఫ్రికాతో.. ఈ మ్యాచ్ కరాచీలో జరగనుంది. ఫిబ్రవరి 22న ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ మధ్య మ్యాచ్ జరగనుంది. టీమిండియా తన తొలి మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌తో తలపడనుంది. ఆ తర్వాత పాకిస్థాన్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్ ఫిబ్రవరి 23న జరగనుంది. మార్చి 2న భారత్, న్యూజిలాండ్ మధ్య మ్యాచ్ జరగనుంది. టీమ్ ఇండియా తన అన్ని మ్యాచ్‌లను దుబాయ్‌లో మాత్రమే ఆడనుంది. చివరి మ్యాచ్ మార్చి 9న లాహోర్‌లో జరగనుంది. అయితే టీం ఇండియా ఫైనల్‌కు చేరితే మాత్రం దుబాయ్‌లో ఆడుతుంది. అదేవిధంగా టోర్నీ తొలి సెమీఫైనల్ దుబాయ్ వేదికగా జరగనుంది. రెండో సెమీ ఫైనల్ మ్యాచ్ లాహోర్‌లో జరగనుంది. టీమిండియా లేదా పాకిస్థాన్ సెమీఫైనల్‌కు చేరుకున్న తర్వాత వేదికను మార్చవచ్చు.

# అలెప్పి - వెనిస్ అఫ్ ది ఈస్ట్



**అనేకమైన సరస్సులు తో, విశ్రాంతి ని అందించే ప్రశాంతమైన ప్రదేశం కావడం వల్ల అలెప్పి కి "వెనిస్ అఫ్ ది ఈస్ట్" అనే పేరు సరిగ్గా సరిపోతుంది. మంత్ర ముగ్ధుల్ని చేసే బ్యాక్ వాటర్స్ అందాలు, ఆకుపచ్చని తివాచీ లా కనిపించే ప్రకృతిలో ని పచ్చదనం, తాటి చెట్ల మధ్యలో వంపులు తిరిగే కాలువలు పర్యాటకులలో ఉన్న సృజనాత్మకతని బయటకి తీసి వారి ఊహాశక్తి లో ని విభిన్న కోణాలను ఉత్తేజపరుస్తాయి. కేరళ ప్రణాళికలో మొదటి పట్టణమైన అలిప్పి జలమార్గాలలో పర్యాటకుల ప్రయాణించే సౌకర్యాలతో అందంగా ఆశ్చర్యచకితుల్ని చేసే విధంగా రూపుదిద్దుకుంది. అద్భుతమైన బ్యాక్ వాటర్స్ సౌందర్యాన్ని, ఆశ్చర్యచకితుల్ని చేసే ప్రకృతి యొక్క వైభవాన్ని పర్యాటకులు మనఃస్ఫూర్తిగా అభినందిస్తారు.**

బీచ్ లు, సరస్సులు మరియు ఎన్నో గొప్ప ప్రశంసలు అందుకున్న హౌస్ బోటు లు పర్యాటకులని విశేషంగా అలరిస్తాయి. ఆకర్షించే అలెప్పి బోటు రేస్ అలెప్పి లో ప్రతి సంవత్సరం నిర్వహించబడే నెహ్రూ ట్రోఫీ బోట్ రేస్ కి వివిధ ప్రాంతాలలో ఉన్న ఎన్నో బోటు క్లబ్స్ నుండిపాల్గొనడానికి ఉత్సుకత చూపిస్తారు. జవహర్ లాల్ నెహ్రూ గారు ఈ ప్రాంతాన్ని సందర్శించినప్పుడు గెలుపొందిన జట్టుకి రోలింగ్ ట్రోఫీ ని బహుకరించే పద్దతిని ప్రారంభించారని అంటారు. బోటు ప్రయాణం లో ని అమితమైన ఆనందాన్ని పొందిన నెహ్రూ గారు, వారి కృషిని గుర్తించేందుకు ఈ పోటిలని ప్రారంభించారు. మొదటగా నిలిచిన జట్టుయొక్క శక్తి యుక్తులని ప్రోత్సహిస్తూ ఈ ట్రోఫీ ని అందచేస్తారు. ఈ పోటీలు ప్రారంభమై అరవై సంవత్సరాలు కావస్తున్నా ఇప్పటికీ అదే ఉత్సాహం కొనసాగుతోంది. ప్రశాంత మైన నీళ్ళని ఉత్తేజపరిచి, ఆనందోత్సాహాలతో నగరాన్ని చుట్టుముట్టే ఈ పోటీలు ప్రతి సంవత్సరం ఆగష్టు నెలలో రెండో శనివారం జరుగుతాయి. జూన్ జూలై ల లో నమోదయ్యే భారీ వర్ష పాతాలు ముగియడం వల్ల ఈ సమయం కేరళ ని సందర్శించేందుకు ఉత్తమం. పరిపూర్ణమైన ఆధ్యాత్మిక అనుభవం ఈ ప్రాంతం లో కి అడుగిడడం ద్వారా ప్రకృతి యొక్క అందాలని ఆస్వాదించేందుకు, లౌకిక అలౌకిక అనుభవాలని సొంతం చేసుకునేందుకు ఆహ్వానం అందుకున్నట్టు చెప్పుకోవచ్చు. దేవుని సందర్శన ద్వారా ఆధ్యాత్మిక అనుభవాల ని విస్తరింపచేసే ఆలోచన కలిగిన పర్యాటకులకు ఈ ప్రాంతం నిరుత్సాహపరచదు. అమ్బలపుజ్హ శ్రీ కృష్ణ టెంపుల్, ముల్లక్కల్ రాజేశ్వరి టెంపుల్, చేట్టికులంగర భగవతి టెంపుల్, మన్నరసల శ్రీ నాగరాజా టెంపుల్ మరియు ఎదతు చర్చ్, సెయింట్ ఆండ్రూస్ చర్చ్, సెయింట్ సెబాస్టియన్స్ చర్చ్, చంపకులం చర్చ్ వంటి ప్రాచుర్యం పొందిన వివిధ ఆధ్యాత్మిక కేంద్రాలు ఈ ప్రాంతంలో ఉన్నాయి. దక్షిణ భారత దేశంలో క్రైస్తవమత విస్తరణ కై సెయింట్ థామస్ సందర్శించిన ప్రదేశాలలో అలెప్పి ఒకటి. బౌద్ధమతం యొక్క రాకతో మిగిలిన వాటిని సంరక్షించే కేరళ ప్రయత్నాన్ని మెచ్చుకొనక ఆగలేము. బుద్దుడి కాలం నుండే ఈ మతం కేరళలో తన ప్రభావాన్ని వ్యాప్తి చేయడం ప్రారంభించింది. ఈ మతం యొక్క గత వైభావాలకి సంబంధించిన వి ఏమీ కనుపడక పోయినా అలెప్పి నగరంలో జాగ్రత్తగా సంరక్షింపబడుతున్న బుద్ధుడి విగ్రహం( కరుమది కుట్టాన్) నుండి కొంత మేరకు సంగ్రహావలోకనం చేసుకోవచ్చు. కనువిందు చేసే రంగులమయం ఇక్కడి ప్రకృతి సౌందర్యం అల్లెప్పి లో పతిరమన్నాల్ తప్పక సందర్శించవలసిన ప్రాంతం. బ్రోచర్ ల లో కూడా ఈ ద్వీపం గురించి వర్ణించలేనంత అందం ఈ ప్రాంతం సొంతం. విభిన్న జాతుల అరుదైన వలస పక్షులకి స్థావరం పతిరమన్నాల్. కేరళలో ని మిగతా ప్రాంత సందర్శన ల ని మించిన అనుభూతి ఈ పతిరమన్నాల్ పర్యటన అందిస్తుంది. వెంబనాడ్ సరస్సుపైన ఉన్న మనితప్పుర ద్వీపం నుండి కనిపించే అలెప్పి లో ని అద్భుతమైన ప్రకృతి దృశ్యాలు పర్యాటకులని అమితంగా ఆకర్షిస్తాయి. ఆశ్చర్యానుభుతులలో చిక్కుకుపోయి 'రైస్ బౌల్ అఫ్ కేరళ' ని సందర్శించడం పర్యాటకులు మర్చిపోకూడదు. ఈ గ్రామీణ ప్రాంతం లో ఉండే ఆకుపచ్చని పంట పొలాలు, విస్తారం గా పండే వరి పొలాలు వంటివి సందర్శించడం ద్వారా దేవుని యొక్క స్వంత ప్రదేశం అనబడే ఈ కేరళ ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదించండి. అలెప్పి ని ఎప్పుడు సందర్సించాలి? నవెంబర్ నుండి ఫిబ్రవరి వరకు అలెప్పి ని సందర్శించేందుకు ఉత్తమ సమయం. అలెప్పి కి రైలు, బస్సు లేదా వాయు మార్గం ద్వారా చేరే సదుపాయం కలదు. ఈ నగరంలో విమానాశ్రయం లేనందువల్ల సమీపంలో ఉన్న కొచ్చి విమానాశ్రయాన్ని ఆశ్రయించవలసి వస్తుంది. దేశంలో ని ఎన్నో ప్రధాన నగరాల నుండి ఈ ప్రాంతానికి రైళ్ళు, బస్సులు అందుబాటులో కలవు. ఈ ప్రాంతానికి తగిలే జాతీయ రహదారి ద్వారా రాష్ట్రం లో ని వివిధ నగరాలకి రాకపోకలు సులువుగా జరుగుతాయి. ఇతిహాసాలు, పురాణాలూ, కథలు రాజులు రాణుల కాలానికి సంబంధించిన చారిత్రక ఇతిహాసాలు, అందమైన కథలు తెలుసుకోవాలనే ఉత్సుకత కలిగిన పర్యాటకులు ఖచ్చితంగా పాండవన్ రాక్ మరియు కృష్ణాపురం పాలస్ ని సందర్శించి తీరవలసిందే. 'పాండవులు ' నుండి పాండవన్ రాక్ అనే పేరు వచ్చింది. రాజ్యం నుండి పాండవులు బహిష్కరింపబడిన తర్వాత పాండవులు ఒక గుహలో ఆశ్రయం పొందారని నమ్మకం. ఈ విషయాల పై ఆసక్తి కలిగిన వారు తప్పక సందర్శించవలసిన ప్రాంతం ఇది. పురాణ వృత్తాంతాలకి ఈ కృష్ణాపురం పాలస్ ఒక వేదిక. ఈ పాలస్ లో ట్రావనోర్ ని పాలించిన అనిజ్హం తిరునల్ మార్తాండ వర్మ నివసించేవారు. 18 వ శతాబ్దంలో నిర్మింపబడిన ఈ పాలస్ ని ఆ తరువాత ఎన్నో సార్లు పునర్నిర్మించారు. ప్రస్తుతం ఈ పాలస్ యొక్క సంరక్షణ కేరళ పురావస్తు శాఖ తీసుకుంది.



# ఎల్లమ్మలో నాయికగా?

సినిమాల ఎంపికలో సాయిపల్లవి చాలా సెలెక్టివ్‌గా ఉంటుంది. కథలో కొత్తదనంతో పాటు ఇంట్రెస్టింగ్ ఎలిమెంట్స్ ఉంటేనే అంగీకరిస్తుంది. అందుకే ఆమె ఒప్పుకునే సినిమాల గురించి ప్రేక్షకులు ఆసక్తిని కనబరుస్తారు. ఈ నేపథ్యంలో సాయిపల్లవి తెలుగులో మరో సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిసింది. వివరాల్లోకి వెళితే..'బలగం' చిత్రంతో విమర్శకుల ప్రశంసలందుకున్నారు

దర్శకుడు వేణు యెల్దండి. ఆయన తన తదుపరి చిత్రంగా 'ఎల్లమ్మ'ను తెరకెక్కించబోతున్నారు. నితిన్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి దిల్‌రాజు నిర్మాత. తెలంగాణ నేపథ్య కథాంశమిది. ఇందులో కథానాయిక పాత్ర చాలా కీలకంగా ఉంటుందని తెలిసింది.

ఈ కథ సాయిపల్లవికి బాగా నచ్చడంతో వెంటనే అంగీకరించిందట. అయితే ఈ వార్తలో వాస్తవమేమిటో తెలియాలంటే చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సిందే. ప్రస్తుతం సాయిపల్లవి 'తండేల్' చిత్రంలో నటిస్తున్నది. ఫిబ్రవరిలో ఈ సినిమా విడుదలకానుంది. అనంతరం 'ఎల్లమ్మ' సినిమా పట్టాలెక్కుతుందని సమాచారం.

## సోయగం
Soyagam